प्रेस प्रकाशनी PRESS RELEASE

भारतीय रिज़र्व बैंक
RESERVE BANK OF INDIA

वेबसाइट : www.rbi.org.in/hindi
Website : www.rbi.org.in
ई-मेल/email : helpdoc@rbi.org.in

आज़ादी का अमृत महोत्सव

संचार विभाग, केंद्रीय कार्यालय, शहीद भगत सिंह मार्ग, फोर्ट, मुंबई-400001
Department of Communication, Central Office, Shahid Bhagat Singh Marg, Fort, Mumbai-400001 फोन/Phone: 022- 22660502

తేదీ: 22/12/2023

## కచ్ మర్కంటైల్ సహకార బ్యాంక్ లిమిటెడ్., రాపార్, కచ్ జిల్ల, గుజరాత్ వారిపై భారతీయ రిజర్వ్ బ్యాంక్ నగదు జరిమానా విధింపు

'ప్రాథమిక (పట్టణ) సహకార బ్యాంకుల (UCBs)' ద్వారా ఇతర బ్యాంకులలో డిపాజిట్(నిల్వల) జమ' మరియు 'నామినల్ సభ్యత్వానికి సంబంధించిన విధానం మరియు ఆచరణ' కు సంబంధించి ఆర్బిఐ రూపొందించిన మార్గనిర్దేశాలను అనుసరించకపోవడం అలాగే 'ఎక్స్పోజర్' నిబంధనలు మరియు చట్టబద్ధ/ఇతర నియంత్రణలు-(UCBs) (పట్టణ సహకార బ్యాంకులు)" సంబంధించి భారతీయ రిజర్వ్ బ్యాంక్ రూపొందించిన మార్గనిర్దేశాలను పాటించకపోవడం వలన రిజర్వ్ బ్యాంక్ తనకు బ్యాంకింగ్ నియంత్రణ చట్టం -1949 లోని సెక్షన్ 47A(1)(c) తో పాటు 46(4)(i) మరియు 56 ల ద్వారా సంక్రమించిన అధికారం ఆధారంగా నవంబర్ 30, 2023 తేదీన జారీ చేసిన ఒక ఉత్తర్వు ద్వారా కచ్ మర్కంటైల్ సహకార బ్యాంక్ లిమిటెడ్., రాపార్, కచ్ జిల్లా, గుజరాత్ (బ్యాంక్) వారి పై ₹3.00 లక్షలు (మూడు లక్షల రూపాయలు మాత్రమే) నగదు జరిమానా విధించడమైనది.

ఇట్టి చర్య బ్యాంక్ నిర్దిష్ట నిబంధనలను పాటించడంలో లోపాలకు గాను తీసుకున్న చర్య మాత్రమే, ఇది ఆ బ్యాంక్ తన ఖాతాదారులతో నెరిపిన ఎటువంటి ఇతర లావాదేవిలతో గానీ, ఒప్పందాల చెల్లుబాటు విషయాలకు గానీ ఉద్దేశించినది కాదు.

**నేపథ్యం:**

మార్చి 31, 2022 నాటికి బ్యాంక్ యొక్క ఆర్థిక స్థితికి సంబంధించి ఆర్బిఐ చట్టబద్ధమైన తనిఖీని నిర్వహించింది. ఈ పరిశీలనలో భాగంగా తనిఖీ నివేదిక, రిస్క్ అంచనా నివేదిక మరియు దానికి సంబంధించిన అన్ని ప్రత్యుత్తరాల సమగ్ర పరిశీలన ద్వారా వెల్లడైన అంశాలు (i) ప్రుడెన్షియల్ ఇంటర్‌బ్యాంక్ స్థూల ఎక్స్పోజర్ పరిమితి ఉల్లంఘన, మరియు ప్రుడెన్షియల్ ఇంటర్-బ్యాంక్ కౌంటర్ పార్టీ ఎక్స్పోజర్ పరిమితి ఉల్లంఘన, (ii) బ్యాంకు దాని నామినాల్ సభ్యులకు ప్రతి సందర్భంలోనూ గరిష్ఠ రుణ పరిమితిని మించి, రుణాలను మంజూరు చేసింది. పై పరిశీలనాల ఆధారంగా, నిర్దేశిత నిబంధనలను అనుసరించుటలో వైఫల్యం కారణంగా బ్యాంకు పై ఎందుకు జరిమానా విధించరాదో వివరణ ఇవ్వవలసిందిగా నోటీసు జారీచేయడమైనది.

భారతీయ రిజర్వ్ బ్యాంకు నోటీసుకు బ్యాంకు వారి వివరణ పరిశీలించిన తరువాత, మరియు బ్యాంకుతో ప్రత్యక్ష సంప్రదింపుల్లో భాగంగా వారి మౌఖిక వివరణ పరిగణించిన పిమ్మట, లోగడ పేర్కొన్న నిర్దిష్ట నిబంధనలను అనుసరించుటలో లోపాలకు గాను ఆర్బిఐ విధించిన నగదు జరిమానా సరియైనది, సహేతుకమైనదిగా నిర్ధారించడమైనది.

**(యోగేష్ దయాల్)**
చీఫ్ జనరల్ మేనేజర్

**పత్రికా ప్రకటన: 2023-2024/1530**